మన తెలంగాణ
అక్షరం సాక్షిగా ఇది ప్రజల పక్షం

# ఓటు హక్కుపై విద్యార్థులకు అవగాహన




**మన తెలంగాణ/ కొల్లాపూర్ రూరల్:** పట్టణ కేంద్రలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం విద్యార్థులకు ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిపిఎం ఎంపిఎంలు సుధాకర్, నర్సింహులు, తిరుపతయ్యలు హాజరై మాట్లాడారు. 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. అనంతరం ప్రిన్సిపాల్ ఇటిక్యాల రామరాజు యాదవ్ మాట్లాడుతూ రాజ్యాంగ కల్పించిన ఓటు హక్కును ప్రతి పౌరుడు నమోదు చేసుకుని దేశ భవిష్యత్తును మార్చి మెరుగైన పాలన అందించే నాయకులను ఎన్నుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ వెంకటయ్యతో పాటు స్వామిసాగర్, శివుడు తదితరులు పాల్గొన్నారు.

# యువత, ఓటర్లు మెరుగైన పాలన ను అందించే నాయకులను ఎన్నుకోవాలి...

కొల్లాపూర్, ఫిబ్రవరి 24 (పవర్ విలేకరి)
యువతీ యువకులకు భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ఒక "వజ్రాయుధం" లాంటిదని ఓటు హక్కును వజ్రాయుధముగా వాడుకొని దేశాన్ని అభివృద్ధి చేస్తూ దేశ భవిష్యత్తును మార్చి మెరుగైన పరిపాలన అందించే నాయకులను ఎన్నికలలో గెలిపించుకోవాలని అధికారులు, అధ్యాపకులు యువతి యువకులకు ముఖ్యము గా విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.

కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లోని విద్యార్థిని విద్యార్థులకు సుధాకర్, నరసింహ డిపిఎం నాగర్ కర్నూల్, తిరుపతయ్య ఏపీఎం నాగర్ కర్నూల్ లు ఓటు హక్కు పై శనివారం రోజు అవగాహన కల్పించారు.

ఓటు హక్కు అవగాహన కల్పన కార్యక్రమం లో కొల్లాపూర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఇటిక్యాల రామరాజు యాదవ్ మాట్లాడుతూ కుల, మత, లింగ, వర్ణ, వివక్ష తలకు సంబంధం లేకుండా 326 అధికరణ ద్వారా భారత రాజ్యాంగం 18 ఏళ్లు నిండిన యువతి యువకులకు కల్పిస్తున్న ఓటు హక్కు యువతీ యువకులకు ఓటర్ల కు తమ భవిష్యత్తును మార్చుకొనే ఒక "వజ్రాయుధం" లాంటిదని అన్నారు.






18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్క యువతి యువకులు ఓటరుగా తమ పేర్లను నమోదు చేసుకొని ప్రజాస్వామ్య పాలనలో భాగస్వాములు కావాలని తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ప్రిన్సిపాల్ ఇటిక్యాల రామరాజు యాదవ్ ఓటర్లకు ఓటర్లుగా నమోదు చేసుకుంటున్న యువతి యువకులకు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమం లో ప్రోగ్రాం కన్వీనర్ వెంకటయ్య, స్వామి సాగర్, శివుడు, సోపె పాషా, జగన్నాథం, కవిత తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును విద్యార్థులకు అవగాహన కల్పించిన అధికారులు,అధ్యాపకులు ఓటు హక్కు కలిగిన విద్యార్థిని విద్యార్థులచే కులాలు, మతాలు, వర్గ, వర్ణ వివక్షతలను పాటించకుండా ఎలాంటి ప్రలోభాలకు లొంగ కుండా నిర్భయం గా నిష్పక్షపాతము గా ప్రజలకు సేవ చేసే నాయకులను ఎన్నుకుంటామని ప్రతిజ్ఞను చేయించారు.

